విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు..

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :24 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 18 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## ఈ వ్యవస్థతో పిల్లల కలలు నాశనం

- పరీక్ష ఖర్చు విద్యా శాఖ బడ్జెట్‌తో సమానం
- భారత విద్యా విధానం పిల్లలపై ఒత్తిడిని పెంచి, వారిని మానసికంగా అణచివేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణ




## ప్రతిపక్ష నేతలను ఎన్‌డీఏలోకి లాగేందుకు ప్రయత్నాలు

- అమిత్ షాపై కాంగ్రెస్ విమర్శలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించిన జైరాం రమేశ్
- ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణ
- భారీ ప్రలోభాలతో ఎంపీలు, ఎమ్మెల్యేలను బీజేపీలోకి ఆకర్షిస్తున్నారన్న కాంగ్రెస్ నేత

## కృష్ణలంక పీఎస్ ఘటనపై

# ప్రభుత్వం సీరియస్



- సమగ్ర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కృష్ణలంక ఘటనపై సమగ్ర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉన్నతస్థాయి విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని డీజీపీకి ఆదేశం
- సీఐ నాగరాజును సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించిన సీఎం

అమరావతి

రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన రౌడీషీటర్ గాదె సాయికృష్ణ అదృశ్యం కేసును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఎన్టీఆర్ జిల్లా కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో సాయికృష్ణ ఘటనపై సమగ్ర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనిపై సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు సీఎం నిర్ణయం తీసుకున్నారు. తప్పు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గాదె సాయికృష్ణ ను లాకప్ లోనే కొట్టి చంపారని వస్తున్న ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని డీజీపీని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే సీఐ నాగరాజును

వివరాలు 2లో..



## జ్ఞానేశ్వరి అదృశ్యంపై

# అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం

- అదృశ్యమైన బాలిక కుటుంబసభ్యులను పరామర్శించిన హోంమంత్రి అనిత
- జ్ఞానేశ్వరి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన హోంమంత్రి
- బాలిక అదృశ్యం దర్యాప్తు పురోగతిపై ఎస్పీతో మాట్లాడిన హోంమంత్రి

అమరావతి

కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ ఆగ్రహారంలో అదృశ్యమైన బాలిక జ్ఞానేశ్వరి కుటుంబ సభ్యులను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఎంపీ సానా సతీశ్?తో కలిసి చిన్నారి తల్లిదండ్రులు భవానీ, గణేశ్?ను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాలిక కేసు పురోగతిపై అనిత సమీక్ష నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ హోంమంత్రికి వివరించారు.

వివరాలు 2లో..



## భారత్‌పై దాడి జరిగితే అండగా ఉంటాం, కానీ

- భారత్‌పై దాడి జరిగితే అమెరికా అండగా ఉంటుందని ట్రంప్ హామీ
- మోదీ ఉన్నంత వరకు మద్దతు ఉంటుందని స్పష్టీకరణ
- ఒకవేళ కొత్త నాయకుడు వస్తే చెప్పలేనని వ్యాఖ్య
- జీ7 సదస్సు వేదికగా ప్రధాని మోదీ, ట్రంప్ ద్వైపాక్షిక భేటీ



# కుటుంబానికి జీవనోపాధి

- హనుమకొండలో అభిమానిని పరామర్శించిన పవన్ కల్యాణ్
- చల్లగా ఉండాలంటూ ప్రేమతో డైరీలో నోట్
- ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్
- బాలుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- అనంతరం భద్రకాళి అమ్మవారి ఆలయంలో బాబు పేరిట ప్రత్యేక పూజలు

## రుషికొండ ప్యాలెస్‌ను రిసార్ట్‌గా కొనసాగించడం

# ఉత్తమమైన మార్గం


- రిసార్ట్‌గా మార్చేందుకు ఇప్పటికే కొందరు ప్రైవేట్ వ్యక్తులు ముందుకొచ్చారు
- మా సిఫారసులపై తుది నిర్ణయం సీఎం, కేబినెట్ తీసుకుంటాయి
- రుషికొండ ప్యాలెస్‌పై రెండు, మూడు రోజుల్లోనే ప్రభుత్వానికి నివేదిక :మంత్రివర్గ ఉపసంఘం
- ఒక బ్లాక్‌ను కల్చరల్ బ్లాక్‌గా మార్చి ప్రజల సందర్శనకు ఉంచుతాం.



హైదరాబాద్

రుషికొండ ప్యాలెస్‌ను రిసార్ట్‌గా కొనసాగించడం ఉత్తమమైన మార్గమని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్ తెలిపారు. దీన్ని రిసార్ట్‌గా మార్చేందుకు ఇప్పటికే కొందరు ముందుకు వచ్చారని, కొండ కింద కొంత భూమిని కూడా ఇస్తే కలిపి అభివృద్ధి చేస్తామని చెప్పినట్లు వివరించారు. నేడు (బుధవారం) రిషికొండ భవనాలను మంత్రివర్గ ఉపసంఘం (పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి) పరిశీలించింది. అనంతరం మంత్రులు మాట్లాడుతూ, "అనేక నిబంధనలు ఉల్లంఘించి రుషికొండ

వివరాలు 2లో..



## భారత్ ఆల్ టైమ్ రికార్డ్

- రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రూ. 1.78 లక్షల కోట్లు
- రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన
- భారత రక్షణ రంగంలో మరో చారిత్రాత్మక విజయం
- 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఆల్ టైమ్ హైకి రక్షణ రంగ ఉత్పత్తుల విలువ- ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదు

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..

- ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో వర్షాభావం
- ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 12 రాష్ట్రాలపై ఎల్ నినో ప్రభావం
- ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన కేంద్ర వ్యవసాయ మంత్రి
- ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన



## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

- సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- సైబర్ నేరగాళ్లను సమాజానికి పరాన్నజీవులతో పోల్చిన సుప్రీంకోర్టు
- ఆన్‌లైన్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరణ
- అమాయక ప్రజల సొమ్మును కాజేస్తున్నారని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్య
- ఎఫ్ఐఆర్‌ల విలీనానికి హైకోర్టులను ఆశ్రయించాలని నిందితుడికి సూచన
- ఇలాంటి నేరస్థులను జైల్లో ఉంచడమే సమాజానికి శ్రేయస్కరం అని వ్యాఖ్య



# కుటుంబానికి జీవనోపాధి

హనుమకొండలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటించారు. హనుమకొండ హనుమాన్‌నగర్‌లోని జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ (17) అనే అభిమాని ఇంటికెళ్లి పవన్ పరామర్శించారు. కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమైన నిరంజన్‌ను ఆప్యాయంగా పలకరించారు. తల్లిదండ్రులు పానుగోటి రాంగోపాల్-మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ క్రమంలో వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? నిరంజన్?ను కాపాడుకోవడానికి ఏం ఏం అవకాశాలు ఉన్నాయన్న విషయంపై ఆరా తీశారు. భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఎల్లప్పుడు ఉంటాయని కుటుంబ సభ్యుల్లో మనో ధైర్యం నింపారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడికి రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు.



### వెంకటేశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు

తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు పవన్‌కల్యాణ్ కప్పారు. దేవుడి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్‌కల్యాణ్‌ను అనుకరిస్తూ వేసిన డ్యాన్సు వీడియోలను చూశారు. భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిరంజన్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేయిస్తానని తెలిపారు. అలాగే భద్రకాళి అమ్మవారి ప్రతిమతో పూజలు జరిపి కుటుంబ సభ్యులకు అందజేస్తానని తెలిపారు.

### బాలుడికి ప్రేమతో పవన్ లేఖ

బాలుడిని పరామర్శించిన పవన్? అతనికి చిరకాలం గుర్తిండిపోయేలా ఓ నోట్ రాశారు. "ప్రియమైన నిరంజన్‌కు ప్రేమతో.. దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నా" అని డైరీలో పవన్ కల్యాణ్ రాసి ఇచ్చారు. తల్లిదండ్రుల జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ తండ్రి గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్‌లో పని చేసేవారని చెప్పారు. అలా వారి జీవనోపాధి మరింత మెరుగుపర్చేందుకు క్యాంటిన్? పెట్టించాలని తెలంగాణ జనసేన నాయకులకి పవన్ తెలియజేస్తానన్నారు. అలాగే బాలుడిని పరామర్శిస్తున్న క్రమంలో అతను పవన్‌కల్యాణ్‌కు కుక్కపిల్ల బొమ్మను చూపి పెంచుకోవాలనిపిస్తుందని తెలిపారు. దీంతో కుక్కపిల్లను కొని పంపుతానని హామీ ఇచ్చారు. దానిని పెంచుకోవడానికి స్వయంగా ఆ ఇంటి యజమానితో మాట్లాడి అనుమతి ఇప్పించారు.

కాగా బాలుడి పరామర్శ అనంతరం భద్రకాళి అమ్మవారిని పవన్?కల్యాణ్? దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు పవన్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని పవన్? కల్యాణ్ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండలో పవన్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. పవన్‌కల్యాణ్ బాబుని పరామర్శిచడంపై రాంగోపాల్,మానస సంతోషం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. "బాబుకి కిడ్నీ సమస్య ఉంది. ఎడమవైపు కిడ్నీ ఒకటి చిన్నగా ఉంది, కుడివైపుది పెద్దగా ఉంది. పవన్‌కల్యాణ్ మ్యూజిక్ వచ్చిందంటే బాబుకు కాళ్లు, చేతులు ఆగకపోయేది. మంచిగా డ్యాన్స్ చేసేవాడు. నాలుగు నెలల నుంచి ఏం అయ్యిందో గాని మొత్తం బెడ్‌కే అంకితం అయిపోయాడు. బాబుకు పవన్‌కల్యాణ్ అంటే చాలా ఇష్టం. ఇక్కడ బాబుని చోటా గబ్బర్‌సింగ్ అని చాలా మంది పిలిచేవారు"

### తెలంగాణ సీఎంకు పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు

"ఈ రోజు నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకొంటాను" పవన్?కల్యాణ్? ఎక్స్? వేదికగా రాసుకొచ్చారు.

# వేమిరెడ్డికి కీలకం పదవి...

**నెల్లూరు :** నెల్లూరు అంటేనే మొదటి నుంచి కాంగ్రెస్ కి తరువాత కాలంలో వైసీపీకి అచ్చి వచ్చిన జిల్లాగా పేరుంది. రెడ్లు పెద్ద ఎత్తున రాజకీయ ప్రాబల్యం కలిగిన జిల్లాగా నెల్లూరుని చెబుతారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మొత్తం పది ఎమ్మెల్యే సీట్లు ఉంటే 2019లో పదికి పది స్వీప్ చేసి వైసీపీ శభాష్ అనిపించుకుంది. అయితే గిర్రున అయిదేళ్ల కాలం తిరిగేసరికి టీడీపీ కూటమి అదే ఫీట్ ని రివర్స్ లో చేసి వైసీపీకి భారీ షాక్ ఇచ్చేసింది. ఫలితంగా వైసీపీకి ఒక్కరంటే ఒక్కరు ఎమ్మెల్యే లేకుండా పోయారు. బలమైన నేతలు అంతా ఇపుడు టీడీపీలోనే ఉన్నారు. ఈ పరిణామాలతో వైసీపీ మొదటి నుంచి కూడదీసుకునే పనిలో ఉంది. కూటమి తన జోరుని ఎక్కడా తగ్గించడం లేదు, ప్రత్యేకించి టీడీపీ అయితే 2024లో దక్కిన విజయాన్ని ఆ రాజకీయ పట్టుని శాశ్వతం చేసుకోవాలని చూస్తోంది. దాని కోసం భారీ ఎత్తున వ్యూహ రచన కూడా చేస్తోంది.నెల్లూరు జిల్లాలో అంగ బలం అర్ధ బలం దండీగా ఉన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి టీడీపీ భారీ గిఫ్ట్ ఇవ్వబోతోంది అని ప్రచారం సాగుతోంది. ఆయన 2018 నుంచి 2024 దాకా రాజ్యసభ మెంబర్ గా వైసీపీలో పనిచేశారు. వైసీపీని నెల్లూరు జిల్లాలో అన్ని విధాలుగా నిలబెట్టడంలో ఆయన కీలకమైన పాత్ర పోషించారు. ఆయనకు 2024 ఎన్నికల్లో ఎంపీ ఎమ్మెల్యే సీటు ఇవ్వడానికి వైసీపీ సుముఖత వ్యక్తం చేయకపోవడంతో టీడీపీ వైపు వచ్చారని ప్రచారం సాగింది. టీడీపీ ఆయనను సాదరంగా ఆహ్వానించి అక్కున చేర్చుకుని ఆయనకూ ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డికి కూడా టికెట్లు ఇచ్చింది. దాంతో మొత్తం నెల్లూరు జిల్లా టీడీపీ కూటమికి చిక్కింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి కేంద్ర మంత్రివర్గంలో పదవి దక్కుతుందని ప్రచారం ఊపందుకుంది. ఆయనకు సామాజిక పరంగానే కాదు రాజకీయంగా ప్రాంతీయ సమీకరణల దృష్ట్యా ఈ పదవిని ఇవ్వడం సముచితం అని పార్టీ పెద్దలు భావిస్తున్నారు అని అంటున్నారు. గ్రేటర్ రాయలసీమలో భాగంగా ఉన్న నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డికి కేంద్ర మంత్రి పదవి ఇస్తే కనుక ఆ ప్రభావం కచ్చితంగా రాయలసీమ మీద కూడా పడుతుందని వచ్చే ఎన్నికల్లో వైసీపీ హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో సైతం కూటమి అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు ఇది ఉపకరిస్తుందని కూడా టీడీపీ పెద్దలు వ్యూహరచన చేస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీని వీడిన వారిని వెనక్కి రప్పించే ప్రయత్నంలో వైసీపీ అధినాయకత్వం ఉంది అని ప్రచారం సాగుతోంది. ఇక వేమిరెడ్డి మీద కూడా వైసీపీ ఫోకస్ పెట్టింది అని కూడా చెప్పుకున్నారు. ఆయన విలువ ఏమిటి అన్నది వైసీపీకి 2024 ఎన్నికల ఫలితాల తరువాత తెలిసింది అని అంటున్నారు. అయితే టీడీపీలో వేమిరెడ్డికి గౌరవం దక్కుతోంది, అంతే కాదు ఆయన అనుకున్నది చేసే పరిస్థితి కూడా ఉందని అంటున్నారు. ఇపుడు ఆయనకు కేంద్ర మంత్రి పదవి కూడా దక్కితే కనుక వైసీపీకి రాజకీయంగా మరింత దెబ్బ పడే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. అంగబలం అర్థ బలంతో పాటు కేంద్ర మంత్రిగా బలం కూడా తోడు అయితే నెల్లూరు జిల్లాలో ఫ్యాన్ రెక్కలు జోరందుకోకుండా బ్రేకులు పడతాయని అంటున్నారు. మరి ఈ ప్రచారంలో నిజమెంత అన్నది వేచి చూడాల్సి ఉంది.



### నల్లపురెడ్డి దారెటు...

నెల్లూరు జిల్లాలో రాజకీయాలు హీటెక్కాయి. ఎన్నికలకు మూడేళ్లకు ముందే టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. ప్రధానంగా జిల్లాలోని కోవూరు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. వేమిరెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రసన్నకుమార్ రెడ్డి వద్ద ప్లాన్ ఏంటి? కోవూరు నియోజకవర్గంలో ప్రశాంతి రెడ్డిని ఎదుర్కొనేందుకు నల్లపురెడ్డి వద్ద ఉన్న వ్యూహాలేంటి? అన్న దానిపై చర్చ జరుగుతుంది. ఎందుకంటే బలమైన నేతను ఎదుర్కొనాలంటే అంత ఆషామాషీ కాదు. జనంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తేనే తప్ప విజయం సాధ్యం కాదు. కానీ ప్రశాంతి రెడ్డి ఆ ఛాన్స్ ను నల్లపురెడ్డికి ఎంతమేరకు ఇస్తారన్నది ప్రశ్న.కోవూరు నియోజకవర్గ రాజకీయాల్లో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిల మధ్య తీవ్రమైన రాజకీయ మరియు విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. రాజకీయ ఆధిపత్యం చుట్టూ తిరుగుతుంది. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మధ్య వార్ ఇంకా కొనసాగుతూనే ఉంది. వ్యక్తిగత విమర్శలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ప్రసన్న కుమార్ రెడ్డి గతంలో ప్రశాంతి రెడ్డిపై చేసిన అనుచిత, వ్యక్తిగత వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వీటిపై ప్రశాంతి రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళా ఎమ్మెల్యే అయిన ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో, మహిళల ఫిర్యాదు మేరకు ప్రసన్న కుమార్ రెడ్డిపై కోవూరు పోలీసులు కేసు నమోదు చేశారు.ఇటీవల వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించింది. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపైనా, కూటమి ప్రభుత్వంపైన తీవ్ర విమర్శలు చేశారు. దీనికి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు. మెరుపుతీగలా కోవూరుకు వచ్చి వెళ్లే నేత గురించి పట్టించుకోవాల్సిన పనిలేదని ప్రశాంతి రెడ్డి నల్లపురెడ్డి పై విరుచుకుపడ్డారు. కోవూరు నియోజకవర్గం ప్రజలు తెలివైన వారని, వచ్చే ఎన్నికల్లోనూ ప్రసన్న గెలవలేంటూ సవాల్ విసిరారు. అంతేకాదు కోవూరు నియోజకవర్గంలో వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా తొలగించడం వివాదం గా మారింది. మొత్తం మీద ఎన్నికలకు మూడేళ్ల ముందే కోవూరు రాజకీయాలతో సలసల మండుతోంది.

## పీక్స్ కు చేరిన బ్రదర్స్ వార్

**విజయవాడ :** బెజవాడ పొలిటికల్ స్క్రీన్ మీద సరికొత్త 'బ్రదర్స్ వార్' పీక్స్ కి చేరింది. నిన్నటివరకు పార్టీల మార్పు, టికెట్ల రాజకీయం చుట్టూ తిరిగిన కేశినేని సోదరుల వివాదం.. ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. ఒకరి జాతకాలను ఒకరు రోడ్డుపైకి లాగుతూ, ఏకంగా వందల కోట్ల బ్యాంక్ స్కామ్స్, ఈడీ ఫిర్యాదుల వరకు వెళ్లడంతో ఏపీ పాలిటిక్స్ ఒక్కసారిగా వేడెక్కాయి. 2024 ఎన్నికల ముగిసినా వీరి మధ్య మంటలు చల్లారకపోగా.. మరింత ముదరడం గమనార్హం. ఈ పొలిటికల్ ఫైట్‌లో విజయవాడ సిట్టింగ్ ఎంపీ కేశినేని చిన్ని వేసిన సరికొత్త స్కెచ్ ఇప్పుడు సంచలనంగా మారింది. తనపై వస్తున్న బినామీ, భూ ఆక్రమణల ఆరోపణలకు చెక్ పెడుతూ.. ఆయన నేరుగా మాజీ ఎంపీ కేశినేని నాని ఆర్థిక మూలాలనే టార్గెట్ చేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకును నాని అడ్డంగా ముంచేశారని, దాదాపు రూ.120 కోట్ల ప్రజాధనాన్ని మొండి బకాయిలుగా మార్చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు. నిబంధనల్లోని లూప్‌హోల్స్‌ను వాడుకుంటూ నాని విజయవాడ 'విజయ్ మాల్యా'లా మారారని, చివరకు ఆయన ఉంటున్న ఇల్లు, వాడుతున్న హోటల్ కూడా బ్యాంక్ ఆధీనంలోనే ఉన్నాయంటూ చిన్ని బాంబ్ పేల్చారు. అయితే, తమ్ముడు వేసిన ఈ రివర్స్ అటాక్‌పై మాజీ ఎంపీ కేశినేని నాని కూడా ఏమాత్రం తగ్గడం లేదు. సోషల్ మీడియా వేదికగా ఆయన రీ-కౌంటర్ ఇచ్చారు. వేల కోట్ల ప్రభుత్వ భూములను ఒక కార్పొరేట్ సంస్థకు కట్టబెట్టే పెద్ద డీల్‌ను తాను సీఎంకు లేఖ రాసి అడ్డుకున్నానని, ఆ ఫ్రస్టేషన్‌తోనే తనపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. న్యాయ వ్యవస్థలో చిన్న లూప్ హోల్ అడ్డంపెట్టుకుని న్యాయస్థానాలనుసైతం కేశినేని నాని తప్పుదోవ పట్టించారని, తనపై పోటీ చేసిన అభ్యర్థుల్ని ఫ్రాడ్ అనటం కేశినేని నానికి అలవాటని కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజారాజ్యం పార్టీ నుంచి బయటకొస్తూ చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లనూ విమర్శించాడు.

## కృష్ణలంక పీఎస్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

-మొదటిపేజీ తరువాయి

వీఆర్‌కు పంపామని సీఎం, డిప్యూటీ సీఎంకు డీజీపీ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమావేశంలో కృష్ణలంక పీఎస్ ఘటనపై చర్చించారు. డీజీపీని పిలిపించి పవన్ ముందు సీఎం వివరణ తీసుకున్నారు. దాదాపు గంటన్నర పాటు సచివాలయంలో చంద్రబాబు-పవన్ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి నేతల మధ్య చర్చ జరిగింది. సాయికృష్ణ అంశమూ చర్చకు రావటంతో డీజీపీ, విజయవాడ సీపీ, ఇంటెలిజెన్స్ ఏడీజీ ఇతర ఉన్నతాధికారులను తన కార్యాలయానికి పిలిపించి ఉన్నతస్థాయి విచారణకు సీఎం ఆదేశించారు.

పలు పాత కేసుల్లో నిందితుడిగా ఉన్న సాయికృష్ణ మార్కాపురంలో ఉండగా, విజయవాడ కృష్ణలంక పోలీసులు వచ్చి తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అనంతరం పోలీసులు తన కుమారుడిని హింసించి చంపేశారని, ఇది లాకప్ డెత్ అని, మృతదేహాన్ని దహనం చేసి ఆనవాళ్లు లేకుండా చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

### సాయికృష్ణ వివాదంపై స్పందించిన హైకోర్టు

మరోవైపు ఈ వివాదంపై స్పందించిన హైకోర్టు, సాయికృష్ణను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది. అయితే గాదె సాయికృష్ణ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదని పోలీసుల తరఫున న్యాయవాది కృష్ణప్రణీత్ హైకోర్టుకు నివేదించారు. వెతికేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. కోర్టు ముందు హాజరుపరిచేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దాంతో విచారణ ఈ నెల 29కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈలోపు ఆచూకీ దొరికితే తమ ముందు హాజరుపరచాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

### పోలీసుల తీరుపై కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం

సాయికృష్ణ అదృశ్యం ఘటనపై బాధితుడి తల్లి గాదె విజయలక్ష్మి, మేనమామ నవరంగ్ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్‌లో తన కొడుకును విచక్షణారహితంగా కొట్టి, బాత్‌రూమ్‌లో పడేశారని, నాగరాజు అనే వ్యక్తి తన కొడుకును చంపేస్తానని బెదిరించాడని తల్లి విజయలక్ష్మి కన్నీరుమున్నీరయ్యారు. తన కుమారుడు బతికుంటే అప్పగించాలని, లేదంటే కనీసం బూడిదైనా ఇవ్వాలని, ఈ ఘటనకు రాజకీయ రంగు పులమవద్దని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కూటమి ప్రభుత్వం కోసం పనిచేసిన తమకు న్యాయం జరగడం లేదని, ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని మేనమామ నవరంగ్ ప్రశ్నించారు. ఈ కేసులో సీఐని కాపాడేందుకు అమ్మిశెట్టి వాసు అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి బేరసారాలు ఆడాడని ఆరోపించారు. ఈ ఘటనకు కారణమైన సీఐతో పాటు కానిస్టేబుళ్లు బాబురావు, అశోక్, సుబ్రహ్మణ్యం, డ్రైవర్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వం ఈ కేసును సుమోటోగా స్వీకరించి తమ కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రుషికొండ ప్యాలెస్‌ను రిసార్ట్‌గా కొనసాగించడం ఉత్తమమైన మార్గం

-మొదటిపేజీ తరువాయి

ప్యాలెస్ నిర్మించారు. రీడెవలప్‌మెంట్ ఆఫ్ రిసార్ట్స్ పేరుతో జీవోలు ఇచ్చారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంలో కోర్టులనూ మోసం చేశారు. రిసార్ట్స్ అభివృద్ధి పేరుతో రూ.450 కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేయాలనే దానిపై అభిప్రాయాలు స్వీకరించాం. రిసార్ట్‌గానే కొనసాగించడం ఉత్తమమైన మార్గమని భావిస్తున్నాం. రిసార్ట్‌గా మార్చేందుకు ఇప్పటికే కొందరు ప్రైవేట్ వ్యక్తులు ముందుకొచ్చారు. కింద ఉన్న భూమి కూడా ఇస్తే కలిపి డెవలప్ చేస్తామని అడిగారు.

ఒక బ్లాక్‌ను కల్చరల్ బ్లాక్‌గా మార్చి ప్రజల సందర్శనకు ఉంచుతాం. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులు మాత్రమే చేస్తుంది. మా సిఫారసులపై తుది నిర్ణయం సీఎం, కేబినెట్ తీసుకుంటాయి. రుషికొండ ప్యాలెస్‌పై రెండు, మూడు రోజుల్లోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం. రెండు వారాల సమయం ఇచ్చి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఆహ్వానిస్తాం. టాటా, తాజ్, లీలా, అట్మాస్ఫియర్ హోటల్స్ ఆసక్తి చూపించాయి. అధికారిక నోటిఫికేషన్ల ద్వారానే ప్రక్రియ కొనసాగుతుంది. హరిత రిసార్ట్ కూల్చివేసి, నిబంధనలు ఉల్లంఘించి వీటిని నిర్మించారు.

సీఆర్‌జడ్ నిబంధనలను కూడా తుంగలో తొక్కారు. మేం మాత్రం నిబంధనల మేరకు, చట్టపరిధిలోనే ముందుకెళ్తాం. రూ.వందల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఆస్తులను మేం కూల్చం. మరింత మెరుగ్గా ఎలా వాడుకోవచ్చనే దానిపై నిపుణుల సలహాలు తీసుకుంటాం. టూరిజంశాఖ ద్వారా నిర్వహిస్తే ప్రభుత్వానికి గుదిబండగా మారుతుంది." అని మంత్రులు తెలిపారు.

తుది నిర్ణయం సీఎం, క్యాబినెట్?కే : వైఎస్సార్సీపీ ప్రభుత్వం రుషికొండను తొలిచేసి రూ. 452 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన విలాసవంతమైన భవనాలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిని దేనికి వినియోగించాలన్నదానిపై సుదీర్ఘ చర్చలు నడుస్తున్నాయి. ఇందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు ముగ్గురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నేతృత్వంలోని ఈ కమిటీ ఇప్పటికే ఐదుసార్లు సమావేశమైంది. తాజాగా నేడు మరోసారి రుషికొండ భవనాలను పరిశీలించింది. అనంతరం పలు ఈ మంత్రివర్గ ఉపసంఘం పలు సూచనలు చేసింది. రిషికొండ భవనాల వినియోగంపై తుది నిర్ణయం క్యాబినెట్ తీసుకుంటుందని చెప్పింది.

## జ్ఞానేశ్వరి అదృశ్యంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

అలాగే గత 11 రోజులుగా చేపట్టిన గాలింపు చర్యలు, దర్యాప్తు నివేదికను ఆమెకు అందించారు. ఈ క్రమంలో స్పందించిన అనిత అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం బాలిక తోటలో నుంచి నడుచుకుంటూ వెళ్లి అదృశ్యమైన ప్రాంతాన్ని అనిత పరిశీలించారు. కొండ, తోట సరిహద్దు ప్రదేశాన్ని పరిశీలించిన ఆమె అటవీ జంతువులు వచ్చే అవకాశముందా అనే దానిపై పోలీసులను ఆరా తీశారు. దీనిపై స్పందించిన పోలీసులు, అటవీశాఖ అధికారులు కెమెరాలు, డ్రోన్ల ద్వారా పరిశీలిస్తున్నారని హోంమంత్రికి వివరించారు. అలాగే గాలింపుతో పాటు అపహరణ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్ల చిన్నారి అదృశ్యమవడం అత్యంత బాధాకరమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. సాంకేతిక ఆధారాలతో పాటు గ్రౌండ్ లెవెల్‌లో ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలింపు చేపడుతున్నాయని చెప్పారు. చిన్నారి మిస్సింగ్ కేసులో ప్రభుత్వం ఎక్కడా అలసత్వం ప్రదర్శించలేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఈ అంశంపై ఉన్నతస్థాయిలో మానిటరింగ్ జరుగుతోందని పాప ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కేసులో చిన్న అవకాశాన్ని వదలకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతుందని అనిత పేర్కొన్నారు. బాలికను క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అటవీశాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో గాలింపు చేస్తూనే ఇతర కోణాల్లో బృందాలు అన్వేషిస్తున్నాయని తెలిపారు. సీసీ కెమెరాలు, ఫోన్?కాల్స్ విశ్లేషణ జరుగుతుందన్నారు. మృతి చెందిన పెంపుడు శునకం పోస్ట్?మార్టం రిపోర్ట్ కోసం వేచి చూస్తునట్లు అనిత వివరించారు. "పాప ఆచూకీ కోసం పోలీసులు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. సాంకేతిక ఆధారాలతో పాటు గ్రౌండ్ లెవెల్‌లో ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలింపు చేపడుతున్నాం. థర్మల్ డ్రోన్లతో పాటు రాత్రివేళల్లో కూడా స్పష్టంగా చిత్రీకరించే కెమెరాల సహాయంతో చుట్టుప్రక్కల ప్రాంతాలన్నీ పరిశీలిస్తున్నాం. చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రతి ఇంటిని కూడా విచారించారు. ప్రభుత్వం ఎక్కడా అలసత్వం ప్రదర్శించలేదు. ఈ అంశంపై ఉన్నతస్థాయిలో మానిటరింగ్ జరుగుతోంది."

'జ్ఞానేశ్వరి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా భరోసానిస్తుంది. చిన్నారి అదృశ్యం ఘటనకు సంబంధించి సోషల్ మీడియా, కొన్ని యూట్యూబ్ ఛానళ్లలో అసత్య ప్రచారం జరుగుతోంది. దీనివల్ల బాలిక తల్లిదండ్రుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. అంతేకాక ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తాయన్నాయి. అసత్య కథనాలు, నిరాధార ఆరోపణలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని' అనిత హెచ్చరించారు.

PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
గురువారం 18 జూన్ 2026

# మంగళగిరిలో రూ. 610 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం

## మంత్రులు నారా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభం













**మంగళగిరి, పెన్ సత్తా, జూన్ 17:** మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను విద్యా, ఐటీ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్, గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని ప్రాంతాల్లో రూ. 604.32 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) వ్యవస్థ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన అనంతరం మురుగునీటి నిర్వహణలో సమగ్ర మార్పులు చోటుచేసుకుని, ప్రజారోగ్యం మెరుగుపడటంతో పాటు పట్టణాల పరిశుభ్రతకు దోహదపడనుంది. అదే విధంగా, కాజా గ్రామ సమీపం లోని చెరువు అభివృద్ధి పనులను రూ. 3.30 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్సార్) నిధులతో చేపట్టగా, వాటిని కూడా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాకింగ్ ట్రాక్, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు, పచ్చదనం పెంపు చర్యలు చేపట్టనున్నారు. దీంతో చెరువు పరిసరాలు ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారనున్నాయి. ఇక పాత మంగళగిరి లోని వైకుంఠ మహా ప్రస్థానం అభివృద్ధి పనులను రూ. 3.25 కోట్ల వ్యయంతో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేశారు. ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ఈ మహా ప్రస్థానం ద్వారా ప్రజలకు మరింత గౌరవప్రద మైన సేవలు అందుబాటు లోకి రానున్నాయి.

ఈ సందర్భంగా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంత మైన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫలించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి.

- **నసనకోట ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఇక నుంచి ఇంటర్మీడియట్.**
- **జీ.ఓ విడుదల చేసిన ప్రభుత్వం.. అడ్మిషన్లు ప్రారంభం.**
- **సీఎం, మంత్రులకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు.**
- **మా ప్రాంత విద్యార్థినులకు ఇది వరం లాంటిదన్న సునీత.**

**రాప్తాడు, పెన్ సత్తా, జూన్ 17:** ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలించింది. వెనుకబడిన ప్రాంత మైన రామగిరి మండలంలో విద్యార్థినులకు ఇక నుంచి ఇంటర్మీడియట్ స్థానికంగానే చదివే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాలను ఇంటర్మీడియట్ కు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. రామగిరి ప్రాంతంలో చాలా ఏళ్లుగా పదవ తరగతి వరకు మాత్రమే విద్యార్థినులు చదువుకునే అవకాశం ఉండేది. రెసిడెన్షియల్ విద్య లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పదవ తరగతి తర్వాత చదువు మాన్పించే పరిస్థితి కనిపించేది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవీంద్ర ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కు పలు సార్లు విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజాగా ప్రభుత్వం జీఓ నెం.6 ను విడుదల చేసింది. జీ.ఓ ప్రకారం ఈ విద్యాసంత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. ఎంపీసీ-40, బైపిసి-40 సీట్లతో మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరణ మొదలైంది. 10 వ తరగతిలో 5 వందలు ఆ పై మార్కులు వచ్చిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజేపి బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ అన్నది ఈ ప్రాంత ప్రజల కల అని అన్నారు. ఇందు కోసం తాము చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. గతంలో విద్యార్థినులు 10 వ తరగతి తర్వాత చదువు మానేసే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇప్పటికే ఇక్కడ చదువుతున్న విద్యార్థినులు



చదువుల్లో రాణిస్తున్నారని, పదవ తరగతిలో కూడ మంత్రి మార్కులు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ లో కూడా ఈ పాఠశాల రాష్ట్రం లోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని అధ్యాపకులకు ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రుషికొండ భవనాల పరిశీలన చేపట్టిన కేబినెట్ సబ్ కమిటీ.





**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 17**: విశాఖ లోని రుషికొండలో నిర్మిత మైన భవనాల వినియోగం పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు పరిశీలన నిర్వహించారు. ఈ బృందంలో రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులతో కలిసి రుషికొండ లోని భవనాలను పరిశీలించి వాటి నిర్మాణం, ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ వినియోగ అవకాశాల పై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ తో పాటు టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులు మంత్రులకు వివిధ అంశాల పై వివరాలు అందించారు. రుషికొండ భవనాల పరిశీలన అనంతరం పరిసర ప్రాంతాల్లోని పర్యాటక వసతులు, టూరిజం అభివృద్ధి అవకాశాలను కూడా మంత్రుల బృందం సమీక్షించింది. అనంతరం విశాఖపట్నం లోని హరిత యాత్రి నివాస్ లో అధికారులతో సమావేశ మై భవనాల వినియోగం, నిర్వహణ, పర్యాటక అభివృద్ధికి సంబంధించిన అంశాల పై చర్చలు జరిపింది. రుషికొండ భవనాల భవిష్యత్ వినియోగం పై ప్రభుత్వం తీసుకోనున్న నిర్ణయాలకు సంబంధించి ఈ కేబినెట్ సబ్ కమిటీ నివేదిక కీలకంగా మారనుంది.




## ఉపమాకలో పండగలా యోగాంధ్ర కార్యక్రమం.

యోగాసనాలు వేసిన అనిత, ఎంపీ సీఎం రమేష్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్.




**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 17:** నక్కపల్లి మండలం ఉపమాక లోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పాల్గొని యోగాసనాలు వేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొని యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో యోగాసనాలు వేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత గొప్ప ప్రాచీన వారసత్వ సంపద అని, యోగాలో ప్రపంచానికే మన దేశం మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని, నేడు అనేక దేశాలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. ప్రస్తుత కాలంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో యోగా ఒక వరంలా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయించాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంత మైన, ఆనందకర మైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం జపాన్‌లో జరిగిన హాకీ ఆసియా కప్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించిన క్రీడాకారిణి నమ్మి గీతా శ్రీ ను హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్ సత్కరించారు. ఈ సందర్భంగా గీతా శ్రీ ను క్రీడా ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే వైద్య సేవలు పెమ్మసాని

- **గుంటూరులో మొబైల్ మెడికల్ వ్యాన్ సేవల ప్రారంభం.**
- **ఏడాదికి రూ.45 లక్షల వ్యయంతో మరో మెడికల్ వ్యాన్ ప్రారంభం.**
- **ఏడాదికి 12,000 మందికి వైద్య సేవలు.**
- **హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహకారంతో మొబైల్ వైద్య సేవలు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని.**







**గుంటూరు, పెన్ సత్తా, జున్ 17 :** ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో హెచ్‌డీఎఫ్‌సీ సహకారంతో, గుంటూరులో మొబైల్ మెడికల్ వ్యాన్ సేవలను కేంద్ర గ్రామీణాభివృద్ధి ఓ కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ మొబైల్ మెడికల్ వ్యాన్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చాం అన్నారు. సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య సూచనలు ప్రజలకు వారి ప్రాంతంలోనే అందేలా ఈ సేవలు ఉపయోగపడతాయన్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు మొబైల్ మెడికల్ వాహనాలు ప్రజలకు సేవలందిస్తున్నాయని, వాటి టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తిరిగి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురానున్నాం తెలియజేసారు. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ నిర్వహణ కోసం ఏడాదికి సుమారు రూ.45 లక్షలు వెచ్చించనున్నాం. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వైద్య సేవలను వారి గుమ్మం వద్దకే తీసుకురావడమే మా లక్ష్యం అని తెలియజేసారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచనల మేరకు నెలకు సుమారు 1,000 మంది ప్రజలకు, ఏడాదికి దాదాపు 12,000 మందికి ప్రయోజనం చేకూరేలా ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ ను అందుబాటు లోకి తీసుకువచ్చాం అన్నారు. ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో ఆరోగ్య సేవలు అందించే దిశగా ఇది తొలి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేస్తాము అని తెలియజేసారు.

# చేసిన అభివృద్ధి ఇచ్చిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిద్దాం శ్రీరామ్.

- విధ్వంస మైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతున్నారు.
- సర్ పై అప్రమత్తంగా ఉండండి.
- అర్హులైన ఏ ఒక్కరి ఓటు జాబితా నుంచి తొలగించకూడదు.
- ఇటీవల మరణించిన తెదేపా నాయకుడు అనిల్ చిత్రపటానికి నివాళులర్పించిన పరిటాల శ్రీరామ్.







**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 17:** రాష్ట్రంలో రెండేళ్ల ఎన్డీఏ పాలనలో పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి-సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో గల ప్రతి గడప వద్దకు వెళ్లి వివరించాలని ధర్మవరం నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని పరిటాల శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసకర మైన పరిపాలన కొనసాగిందని, అభివృద్ధి-సంక్షేమం పూర్తి స్థాయిలో వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని పరిటాల శ్రీరామ్ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని ఆయన అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పై విశ్వాసంతో రాష్ట్రానికి పెట్టుబడుల వరద కొనసాగుతోందని, గడిచిన రెండేళ్లలో రాష్ట్రానికి 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, నారా లోకేష్ లక్ష్య సాధనతో యువతకు దాదాపు 20 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని పరిటాల శ్రీరామ్ అన్నారు. జూన్ 25 నుండి, ఆగస్టు 10 వరకు దాదాపు 45 రోజులు పాటు గత రెండేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడప వద్దకు వెళ్లి వివరిద్దామని పరిటాల శ్రీరామ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్ పై ఏమరపాటు వద్దని, నియోజకవర్గంలో గల ప్రతి ఒక్క కార్యకర్త సర్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ బూత్ లెవెల్ అధికారితో సమన్వయం చేసుకొని అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూడాలని పరిటాల శ్రీరామ్ బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు. అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గుద్దిటి అనిల్ చిత్రపటానికి పరిటాల శ్రీరామ్ పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనిల్ అకాల మరణం తనను ఎంతో బాధించిందని, పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పార్టీలో ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న నాయకున్ని కోల్పోవడం బాధాకరమని అనిల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనిల్ మృతికి సంతాప సూచకంగా పరిటాల శ్రీరామ్, పార్టీ శ్రేణులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## వై సి పి నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు కొల్లు.



**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 17:** విశాఖ పట్నం తెలుగుదేసం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే వెలగపూడి, స్థానిక నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసిపి నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు అన్నారు. మచిలీపట్నం లో బియ్యం దొంగ పేర్ని నాని కి వయస్సు పెరిగిందని దానితో అజ్ఞానం కూడా పెరిగిందన్నారు. మా నాయకుడు లోకేష్ మాట్లాడిన మాటలు పేర్ని నాని వక్రీకరించాడన్నారు. వైసీపీ నేత, జగన్ భార్య భారతి, కుమార్తెల పై విమర్శించినట్టు దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం అన్నారు. వాళ్ళ ప్రభుత్వంలో నిండు సభ లో ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి గురించి దారుణంగా మాట్లాడారు. సభలో చంద్రబాబు మీద గద్దల్లా దాడి చేసి మాట్లాడారు. మహిళల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం కష్ట పడుతున్న అనిత మీద మాట్లాడటం దారుణం. గౌతు లచ్చన మనవరాలు గౌతు శిరీష కోసం మాట్లాడిన మాటలు మరచి పోతామా అన్నారు. అమరావతి కోసం పోరాటం చేసిన మహిళలను ఎంతో కించ పరుస్తూ మాట్లాడుతున్నారు.

జగన్ సొంత తోబుట్టువు పై నీచంగా మాట్లాడారు. వైసిపి నాయకులు ఇలా మాట్లాడుతుంటే అధినేత జగన్ ఇంగిత జ్ఞానం ఏమయింది అని ప్రశ్నించారు ?. సొంత బాబాయినీ గొడ్డలి పోటు వేసి చంపారు అని అడిగిన సునీత మీద నీచంగా మాట్లాడారు. ఇదేనా మహిళలు పై వైసీపీ కి వున్న గౌరవం. ఈ ఘోరాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోతారా అన్నారు. 8,000 వేల బస్తాల పేదల బియ్యాన్ని పేర్ని నాని కొట్టేసాడు. బెయిల్ పై వచ్చి దోరగా మాట్లాడుతున్నాడు.

నియోజక వర్గంలో ప్రజలు వెళ్ల గొట్టారు అయినా అతనిలో మార్పు లేదు. వైసీపీ నేతల మాటలే వారి సమాధి రాళ్ళు.

జగన్ క్రూర వైఖరి నిదర్శనం చంద్రబాబు ఇంటి మీద దాడి చేసిన జోగి రమేష్ కి మంత్రి పదవి ఇచ్చారు.

ఇదే విధానంతో ముందుకు వెళ్తే చట్టం తన పని తాను చేసుకుని వెళ్తుంది. బీచ్ సాక్స్ పై స్పందిస్తూ బీచ్ సాక్స్ పాలసీ మన ఒక్క రాష్ట్రంలో లేదు. టూరిజం ప్రమోషన్ లో భాగంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా విశాఖ సూర్య లంక లో

పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొస్తున్నాం. ఆల్కహాల్ మోతాదు తక్కువ ఉండే మద్యం ఉంటుంది. అన్ని ప్రభుత్వ శాఖలతో చర్చించి ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ సమావేశంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, పూడి కోటేశ్వర రావు, బుద్ధ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం - రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే



























- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన.
- వికాసం వైపు... కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి.
- జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 17:** రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 98 విభిన్న అంశాలను వేడుకల థీమ్‌లుగా ప్రకటించగా, అనకాపల్లి జిల్లాకు 'ఫిషర్‌మెన్' (మత్స్యకారులు) థీమ్‌ను కేటాయించారు. బుధవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా ఘనంగా వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నుండి, ఎన్టీఆర్ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, కొణతాల రామకృష్ణ, కే ఎస్ ఎన్ ఎస్ రాజు, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడచిరంజీవి రావు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు ముందుగా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధ్వంసకర పాలన నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభ మై నేటికి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తయినట్లు పేర్కొన్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం 12 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకుందని తెలిపారు. రెండేళ్ల క్రితం ఇదే రోజున స్వర్ణాంధ్ర నిర్మాణానికి కూటమి ప్రభుత్వం గట్టి పునాది వేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, వికాసాల బాటలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా అగమ్యగోచరంగా ఉందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెన్నుదన్నుతో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. రాష్ట్రం లోని వృద్ధులు, వితంతువులతో కూడిన సుమారు 63 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లను అందిస్తున్నామని, గత రెండు సంవత్సరాలలో పెన్షన్ల కోసమే దాదాపు రూ. 65,000 కోట్లు ఖర్చు చేసి, దేశంలోనే అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి నిలిపారని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తించేలా తల్లికి వందనం మార్పులు చేశారు. దీని ద్వారా సుమారు 68 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రతి సంవత్సరం రూ. 10,000 కోట్లు జమ చేయనున్నారని చెప్పారు. వచ్చే జూలైలో పాఠశాలలు తెరిచిన వెంటనే ఈ నిధులు తల్లుల అకౌంట్లలో నేరుగా పడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రూ. 14,000, కేంద్ర వాటా రూ. 6,000 కలిపి మొత్తం రూ. 20,000 పెట్టుబడి సాయాన్ని రైతులకు అందిస్తోంది. మహిళా సాధికారత, సంక్షేమమే ధ్యేయంగా ఇప్పటివరకు 4 కోట్లకు పైగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశామని, అలాగే, 'శ్రీ శక్తి' కింద రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పించామన్నారు. అనకాపల్లిలో మత్స్యకారుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. మత్స్యకార భృతి కింద 1,25,000 మంది లబ్ధిదారులకు రెండో విడతగా రూ. 250 కోట్ల 'బ్యాన్ పీరియడ్' నిధులను విడుదల చేశామన్నారు. నాయీ బ్రాహ్మణ సోదరులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, అదేవిధంగా చేనేత కార్మికులకు చేతి మగ్గాలు ఉంటే 200 యూనిట్లు, పవర్ లూమ్స్ (మరమగ్గాలు) ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాను విజయవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇందులో భాగంగా కల్లుగీత కార్మికులకు వైన్ షాపుల కేటాయింపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, అదేవిధంగా భవన నిర్మాణ రంగం, మైనింగ్ లీజుల్లో వడ్డేర సోదరులకు 33 శాతం లీజులు కేటాయించడమే కాకుండా, 50 శాతం సబ్సిడీతో వారికి లీజులు ఇస్తూ అండగా నిలిచిందని ఇన్చార్జి మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర హోం శాఖ మాత్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ

అనకాపల్లి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తాం అన్నారు. అనకాపల్లి జిల్లాకు వచ్చే ప్రతి సాగునీటి పథకం, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాలలో ఒక ప్రణాళికాబద్ధ మైన విధానంతో ముందుకు వెళ్లి, అనకాపల్లి జిల్లాను రాష్ట్రం లోనే నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి వేదికపై ఉన్న ప్రజా ప్రతినిధులందరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాకు ఎంతో కీలక మైన రైల్వే జోన్ విషయంలో ప్రత్యేక చొరవ చూపినందుకు పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో జరిగిన, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి నియోజకవర్గాల వారీగా ప్రస్తావించారు. అనకాపల్లి జిల్లాకు సుమారు రూ. 1,50,000 కోట్ల పెట్టుబడితో 'ఆర్సెలర్ మిట్టల్' సంస్థను తీసుకురాగలిగాం. దీనికి సంబంధించిన పనులను మొన్ననే ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించారు. గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు మరిన్ని పరిశ్రమలు అనకాపల్లికి రాబోతున్నాయని తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధి లోని ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాలను గెలిపించి ప్రజలు కూటమి పై అపారమైన నమ్మకాన్ని ఉంచారన్నారు. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కేంద్రం నుంచి రావలసిన నిధులను తీసుకురావడంలో, పెద్ద పెద్ద కంపెనీలతో మాట్లాడి జిల్లాకు పెట్టుబడులు వచ్చేలా చేయడంలో అహర్నిశలు శ్రమిస్తున్నారని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నాయకత్వంలో అధికారులందరూ సమన్వయంతో కష్టపడుతున్నారనీ, జాతీయ రహదారులను అనుసంధానిస్తూ (లింక్ రోడ్ల ద్వారా) వెనుకబడిన ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ?తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా, పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమను ఆదరించి, ఆశీర్వదించిన మహిళలకు, అక్కచెల్లెమ్మలకు మంత్రి మరొకసారి పేరుపేరునా శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ భారతదేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా నరేంద్ర మోదీ విజయవంతంగా 12 సంవత్సరాల కాలాన్ని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నాయి అన్నారు. 2014 కు ముందు దేశంలో 90,000 కిలో మీటర్లుగా ఉన్న జాతీయ రహదారులు, ఈనాడు ఎన్డీయే ప్రభుత్వ హయాంలో దాదాపు 2 లక్షల కిలో మీటర్లకు చేరాయని తెలిపారు. జీరో బ్యాలెన్స్ ఖాతాల ద్వారా దేశంలో 55 కోట్ల మందికి జన్ ధన్ బ్యాంక్ ఖాతాలను తెరిపించి, ప్రభుత్వ సాయాన్ని నేరుగా (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ చేసిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. గత రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు రూ. 23 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని, ఇందులో భాగంగా కేవలం ఒక్క అనకాపల్లి జిల్లాకే రూ. 4 నుండి 5 లక్షల కోట్ల అభివృద్ధి నిధులు రావడం గర్వకారణమని, దేశంలో ఏ పార్లమెంట్ లేదా జిల్లాకు జరగని విధంగా ఇక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల అభివృద్ధి సాధ్యపడిందని చెప్పారు. 2014కు ముందు దేశంలో కేవలం 50 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా, నేడు వాటి సంఖ్య 167 కు పెరిగిందని, 'ఉడాన్' పథకం ద్వారా సామాన్య ప్రజలు సైతం విమాన ప్రయాణం చేసేలా రవాణా రంగాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. గతంలో రైల్వే రంగానికి కేవలం రూ. 25,000 వేల కోట్ల వార్షిక బడ్జెట్ ఉండగా, నేడు ప్రధాని మోదీ దానిని రూ. 2,65,000 కోట్లకు పెంచి రైల్వేల ఆధునీకరణకు పునాది వేశామన్నారు. అమరనాథ్ యాత్ర, చార్‌ధామ్ యాత్రల ఆధునీకరణతో పాటు అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం దేశ సంస్కృతి, పర్యాటక రంగాల అభివృద్ధిలో భాగమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, కొణతాల రామకృష్ణ, కే ఎస్ ఎన్ ఎస్ రాజు, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడచిరంజీవి రావు తదితరులు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











# తుఫాన్లు ఎదుర్కొనేందుకు ముందుగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి.






ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమీక్షలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 17:** భవిష్యత్తులో సంభవించే తుఫాన్లు, భారీ వర్షాలు తదితర ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలతో సన్నద్ధతగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ విపత్తు స్పందన దళం ఎన్‌డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రతినిధులు, రెవెన్యూ డివిజనల్ అధికారు లు మండల రెవెన్యూ అధికారులు (ఎంఆర్వోలు), వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తుఫాను హెచ్చరికలు జారీ అయిన వెంటనే క్షేత్రస్థాయిలో చర్యలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించడం, వారిని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయడం, సహాయ శిబిరాలను సిద్ధంగా ఉంచడం వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించారు. మండలాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత చేయాలని అవసరమైతే తుఫాను షెల్టర్స్ కు తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. సైక్లోన్ సెంటర్స్ లో అవసర మైన అన్ని ఏర్పాట్లు గావించాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారి ముందుగా షెల్టర్స్ ను పరిశిలించాలన్నారు. రైతులు పంటలు నష్ట పోకుండా ముందుస్తు చర్యలను తీసుకోవాలని వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులను కూడా ఈ సందర్భంగా ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, రహదారులు, కమ్యూనికేషన్ సేవల వంటి వాటిని వెంటనే పునరుద్ధరణకు సంబంధిత శాఖలు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. విపత్తు సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ వేగవంత మైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా లోని తుఫాను ప్రభావిత ప్రాంతాలు, అందుబాటులో ఉన్న వనరులు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యల పై సమగ్రంగా చర్చించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు, అడిషనల్ ఎస్పీ మోహన్ రావు, ఇంచార్జి డిఆర్ఓ వై. శ్రీనివాస రావు,ఆర్‌డీవో వి వి రమణ, తహసీల్దారులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంబించిన సుందరపు







**అచ్యుతాపురం, పెన్ సత్తా, జూన్ 17:** మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆంధ్రజ్యోతి దత్తత తీసుకున్న దిబ్బపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా సుమారు 25 గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటు లోకి రానుంది. అనంతరం దిబ్బపాలెం గ్రామంలో లారస్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్ -- సురక్షిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛ మైన, సురక్షిత మైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆర్.ఓ ప్లాంట్ ద్వారా స్థానిక ప్రజలు, ప్రయాణికులు పరిశుభ్ర మైన తాగునీటిని పొందనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరి రక్షణలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అదే విధంగా దిబ్బపాలెం ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని విద్యా అభివృద్ధికి సహకరిస్తున్న లారస్ కంపెనీ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామాభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, తాగునీటి సదుపాయాల కల్పనలో భాగస్వామ్యం అవుతున్న లారస్ కంపెనీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ బహిరంగ క్షమాపణ చెప్పాలి

తెలుగుమహిళ నాయకురాలు మేడేపల్లి రమ.




**గన్నవరం, పెన్ సత్తా, జూన్ 17:** రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పై వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ గన్నవరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ మాట్లాడుతూ ఒక దళిత మహిళగా, రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వంగలపూడి అనిత వ్యక్తిగత అలంకరణ గురించి మాట్లాడటం గుడివాడ అమర్నాథ్ సంస్కార హీనతకు నిదర్శనమని విమర్శించారు. మహిళలను కించపరచడం, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ నాయకుల మహిళా వ్యతిరేక ధోరణిని గమనిస్తున్నారని పేర్కొన్నారు. హోంమంత్రి అనిత పై చేసిన అవమానకర వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో తెలుగుమహిళ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గన్నవరం మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జాస్తి రేణుక మాట్లాడుతూ ఒక మహిళ వ్యక్తిగత అలంకరణను లక్ష్యంగా చేసుకుని విమర్శించడం మహిళా సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత, శాంతి భద్రతల పరి రక్షణ కోసం కృషి చేస్తున్న హోంమంత్రి అనిత పై వ్యక్తిగత విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మహిళల పట్ల వైసీపీ నాయకుల నిజమైన వైఖరి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యల ద్వారా మరోసారి బయటపడిందని విమర్శించారు. చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలను తెలుగుమహిళ ఎట్టి పరిస్థితుల్లో సహించదని స్పష్టం చేశారు.

ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు తుమ్మల లత మాట్లాడుతూ, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యక్తిగత అలంకరణను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం మహిళా సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఒక మహిళా హోం మంత్రి పై వ్యక్తిగత విమర్శలు చేయడం గుడివాడ అమర్నాథ్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. మహిళల పట్ల గౌరవం లేని వైసీపీ నాయకులు మహిళా సాధికారత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గుడివాడ అమర్నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రి వంగలపూడి అనిత కి, రాష్ట్ర మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గుడివాడ అమర్నాథ్ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుమహిళ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి తగిన గుణపాఠం చెబుతామని మహిళా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, గన్నవరం మండల తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి జాస్తి రేణుక, ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు తుమ్మల లత, ఉంగుటూరు మండల తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి గుడ్డేటి సుమతి, అన్నే భారతలక్ష్మి, బి. కవిత, ఏ. రాజేశ్వరి, కె. కావ్య, లత, పొట్లూరి భువనేశ్వరి, ఆర్. ధనలక్ష్మి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# టిడ్కో,పిఎంఎవై గృహాల నిర్మాణాలు మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి.

- లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు అందించేందుకు చర్యలు చేపట్టండి.
- టిడ్కో, పి. ఎం ఎ.వై గృహాల పురోగతి పై విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి సమీక్ష.





**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 17:** టిడ్కో పి. ఎం ఎ.వై గృహాల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేసి, అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిచేసి లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు అందించే చర్యలను చేపట్టాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ స్పెషల్ ఆఫీసర్ ఎం.అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని ప్రత్యేక అధికారి చాంబర్లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి టిడ్కో, పి. ఎం ఎ.వై గృహాల నిర్మాణాల పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో , పి. ఎం ఎ.వై గృహ నిర్మాణాల పురోగతి, లే అవుట్ల వారీగా పూర్తయిన ఇళ్లు, లబ్ధిదారులకు అప్పగించిన గృహాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీఎంఏవై- బి ఎల్ సి 1.0 , పీఎం ఏవై -గ్రామీణ్ 2.0 , పిఎంఏవై -ఆవాజ్ ప్లస్ గృహాల నిర్మాణ ప్రక్రియలో హౌసింగ్ శాఖ జాప్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంటూ, హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ పెండింగ్ పనులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని, జీవీఎంసీ యంత్రాంగంతో సంయుక్త కార్యాచరణతో పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ సూరిబాబును కలెక్టర్ ఆదేశించారు. అనంతరం టిడ్కో గృహాల ప్రక్రియ పై కలెక్టర్ ఆరా తీయగా ప్రస్తుతం మొత్తం 35 లే అవుట్లలో టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టగా, వాటిలో 21 లేఅవుట్లలో నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం జరిగిందని, 6 లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన అవసరముందని, మిగిలిన లే అవుట్లలో నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి వివరించారు. టిడ్కో, పీఎంఏవై గృహాల లే ఔట్లకు ప్రత్యేకంగా నియమించిన స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, జోనల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేసి గృహ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పూర్తయ్యేలా కార్యచరణ చేపట్టాలని, నిర్మాణ ప్రక్రియ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ కు సూచించారు. టిడ్కో, పీఎంఏ వై గృహాల నిర్మాణానికి సంబంధించిన అడ్డంకులు ఏవైనా ఉంటే, వాటిని డీపీఆర్ రూపంలో నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించి తక్షణ అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టిట్కో గృహాలకు రుణాల మంజూరు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల సహకారం, నిర్మాణాల ప్రస్తుత స్థితి, మిగిలిన పనుల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండల స్పెషల్ ఆఫీసర్‌కు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించి, ఆయా పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తదుపరి సమీక్షా సమావేశానికి లే అవుట్ల వారీగా నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టేలా లేఔట్ స్పెషల్ ఆఫీసర్లు, మండల్ స్పెషల్ ఆఫీసర్లకు టార్గెట్లను నిర్దేశించి పూర్తి వివరాలతో హాజరుకావాలని, గృహ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనలో గణనీయమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత విభాగాల అధికారులను అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యకళ, ఏపీడీలు, హౌసింగ్ కార్పొరేషన్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు,సహాయక ఇంజనీర్లు,టిడ్కో హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రాజేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలి...

**జోగులాంబ గద్వాల జిల్లా పెన్ సత్తా, జూన్ 17:**ప్రతినిధి.అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆస్పత్రి అభివృద్ధి పై సమీక్ష సమావేశం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ అలంపూర్ చౌరస్తా లోని వంద పడకల ఆసుపత్రిలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు.బుధవారము అలంపూర్ చౌరస్తా లోని వంద పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే విజయుడు, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, డి సి హెచ్ ఎస్ రమేష్ చంద్ర తో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు.అనంతరం ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై చైర్మన్ హోదాలో ఆసుపత్రి అభివృద్ధిపై ఆరా తీశారు.ఆస్పత్రి దినదినాభివృద్ధి చెందుతున్నది. ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలను అందుబాటులో

ఉండాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రధానంగా మిషన్ భగీరథ తాగునీరు విద్యుత్ సమస్య,ఇన్వర్టర్లు కొనుగోలు, కంప్యూటర్స్ కొనుగోలు, ఈ ఎన్ టి మిషన్, ఎండోస్కోపీ మిషనరీ, మైక్రోస్కోప్ బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ కేంద్రం, ఆసుపత్రికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ, మార్చూరికి సంబంధించిన వస్తువులను సమకూర్చాలని డి సి హెచ్ ఎస్ రమేష్ చంద్ర ఎమ్మెల్యే ని అదనపు కలెక్టర్ ని కోరారు. అలాగే ఆరోగ్యశ్రీ 38లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనట్లు డి సి హెచ్ ఎస్ పేర్కొన్నరు.సీసీ కెమెరాలు ఆసుపత్రి సైన్సు బోర్డు సెక్యూరిటీ గార్డు గదులు బయో వేస్టేజ్ గది వంటి వాటిని ఆసుపత్రిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ.. వంద పడకల ఆసుపత్రి ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఐదు ఎకరాలలో నిర్మించడం జరిగిందన్నారు.ఆస్పత్రి అభివృద్ధిపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో తీర్మానించిన అంశాలు అభివృద్ధి పనులు వచ్చే మూడు నెలల్లో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఈ కమిటీ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సంధ్యా కిరణ్ మై అలంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పిండి జయరాములు, పుల్లూరు గ్రామ సర్పంచ్ సునీత వివిధ శాఖల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# నా వ్యాఖ్యలు మహిళా లోకం పై కాదు గుడివాడ

## సంస్కారహీన భాష పైనే.. స్పష్టీకరించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 17: విశాఖ లోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ పశ్చిమగోదావరి రీజనల్ కో ఆర్డినేటర్, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్. మీడియా సమావేశంలో గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ తాను మాట్లాడిన మాటలపై మూడు రోజుల తర్వాత టీడీపీ పొలిటికల్ డ్రామా ఆడుతూ రాజకీయ లబ్ధి కోసమే ఈ అంశాన్ని టీడీపీ వివాదం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసిన గుడివాడ అమర్నాథ్. మా కుటుంబం మూడు తరాలుగా రాజకీయాలలో ఉందని, మహిళల పట్ల మాకు అపార మైన గౌరవం ఉందన్నారు. నాతో సహా మా పార్టీ అధ్యక్షుడి పైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి తీరుని, టీడీపీ నేతల భాషను ప్రజలందరూ మరోసారి కళ్లారా చూశారన్నారు. వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకున్నారు, నేను నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను అన్నారు.

మా పార్టీ నేతల పైనా, అధినేత పైనా నోరు జారితే మరింత గట్టిగా స్పందిస్తాం అని హెచ్చరించారు. ఇక నైనా టీడీపీ ఫేక్ ఉద్యమాలు ఆపాలి అని తేల్చి చెప్పిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్. గడిచిన కొద్దిరోజులుగా తన పై తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక ప్రణాళిక ప్రకారం అబద్ధాలతో దుష్ప్రచారం చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. తాను మాట్లాడిన మాటలు యావత్ మహిళా లోకాన్ని ఉద్దేశించినవి కావని, గతంలో వైయస్ విజయమ్మ, భారతి ల పై అత్యంత నీచంగా మాట్లాడిన హోంమంత్రి అనిత సంస్కారహీన భాషను మాత్రమే తాను ఖండించానని స్పష్టం చేశారు. మహిళల పట్ల ఉండే గౌరవానికి పార్టీ రంగులతో సంబంధం లేదని, తన ఇంట్లోని ఆడబిడ్డ లైనా, ఎదుటివారి కుటుంబ మహిళ లైనా తనకు ఒక్కటే గౌరవమని, దీని పై టీడీపీ నేతలు తనకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మూడు తరాల ఘన మైన రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబ నేపథ్యమున్న తాము ఎప్పుడూ అసభ్యంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి అన్న గౌరవం కూడా లేకుండా తనను పట్టుకుని వాడెవడు అని అనిత ప్రశ్నించడం ఆమె అహంకారానికి నిదర్శనమన్నారు. ఆడది కనిపిస్తే ముద్దైనా పెట్టాలి, కడు పైనా చేయాలి అన్న బాలకృష్ణ వ్యాఖ్యల పై నీతులు చెబుతున్న చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 790 హత్యలు, వేలాది అఘాయిత్యాలు జరుగుతూ లా అండ్ ఆర్డర్ పూర్తిగా వైఫల్యం చెందినా పట్టించుకోని హోంమంత్రి, గంజాయి స్మగ్లర్ తప్పించుకుంటే సమాధానం చెప్పలేక అధికారుల వైపు తెల్లమొహం వేస్తున్నారని ఎండగట్టారు. జూన్ 12 న జరిగిన వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంలో నేను మాట్లాడితే ఆ రోజు నుంచి లేని బాధ టీడీపీ నేతలకు జూన్ 14 న (మూడు రోజుల తర్వాత) వచ్చింది. నా మాటలను రాజకీయంగా వాడుకోవాలనే దురుద్దేశంతోనే మహిళలు, దళితులు అంటూ కొత్త సెంటి మెంట్లు తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. గడిచిన రెండేళ్ల కూటమి పాలనలో మా నాయకుడి పై, మా పై చేసిన వ్యక్తిగత, అసభ్యకర ఆరోపణలను ఖండిస్తూ నేను మాట్లాడాను. వైయస్సార్సీపీ నేతలు, సోషల్ మీడియా కార్యకర్తల పై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తుంటే, ఈ ప్రాంత నాయకుడిగా మా వాళ్లకు భరోసా ఇవ్వడానికే నేను అలా ప్రతిస్పందించాను. నేను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నాను, భవిష్యత్తు లోనూ ఇలాగే నోరుపారేసుకుంటే ఇదే తరహా సమాధానం ఉంటుందన్నారు.

'వాడెవడు' అంటూ మాట్లాడిన హోం మంత్రి అనితకు గుడివాడ అమర్నాథ్ కుటుంబం మూడు తరాలుగా రాజకీయాల్లో ఉందన్న విషయం తెలుసుకోవాలి. (ప్రెస్ మీట్‌లో హోం మంత్రి అనిత గతంలో మాట్లాడిన అసభ్యకర, అగౌరవ వ్యాఖ్యల వీడియో ప్రజెంటేషన్ ద్వారా మీడియాకు వివరించిన గుడివాడ అమర్నాథ్.) ఎవడాడు? వాడు ఎవడు?' అని హోంమంత్రి అనిత అడుగుతున్నారు. వాడు ఎవడో ఆమెకు తెలియకపోవచ్చు.. కానీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఏ రాజకీయ కుటుంబానికి లేని ఘన మైన చరిత్ర ఉన్న ఇల్లు నాది. 1976 నుంచి మూడు తరాలుగా ఈ జిల్లాలో రాజకీయం చేస్తూ, గతంలో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆ గుడివాడ అమర్నాథ్ నే నేను. బాధ్యతాయుత మైన పదవిలో ఉండి ఒక మాజీ మంత్రిని పట్టుకుని 'వాడెవడు' అనడం మీ సంస్కారమా? అని ప్రశ్నించారు.

గతంలో వైయస్ విజయలక్ష్మి, వైయస్ భారతి గురించి అత్యంత నీచాతి నీచమైన భాషలో అనిత మాట్లాడినప్పుడు ఇవాళ గొంతు చించుకుంటున్న టీడీపీ మంత్రులు, నేతలు ఎక్కడ దాక్కున్నారు?. ఆ రోజు అనితను ఎందుకు సంజాయిషీ అడగలేదు? అని అన్నారు. ఉత్తరాంధ్రా సంస్కృతిని కాలరాశారు: రాజకీయాలకు అతీతంగా ఉత్తరాంధ్రా నేతల మధ్య స్నేహపూర్వక, సహృద్భావ వాతావరణం ఉండేది. కానీ ఇక్కడి సాంప్రదాయాన్ని అనిత పూర్తిగా కాలరాశారు. సామాన్య కార్యకర్తలు ప్రశ్నిస్తే 30-40 పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఆడది కనిపిస్తే కడు పైనా చేయాలన్న బాలకృష్ణ మాటలు లోకేష్‌కు వినపడలేదా?, మహిళా గౌరవం గురించి నీతులు చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు వారి సొంత నేతల చరిత్రలు గుర్తులేవా?. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న విడదల రజిని పై చేసిన దారుణ వ్యాఖ్యలు మీకు వినపడలేదా?, మాజీ మంత్రి రోజా ని 'వ్యాంప్ క్యారెక్టర్' అని టీడీపీ నేత గాలి భాను ప్రకాష్ కించపరిస్తే ఏ రోజైనా మీ పార్టీ మహిళలతో ప్రెస్ మీట్లు పెట్టించారా?, చంద్రబాబు మీరు అమ్మ, అమ్మమ్మలను లాగుతూ మాట్లాడిన నీచమైన భాష మీకు గుర్తులేదా?, టీవీ 5 సాంబశివరావు, టీడీపీ నేత పట్టాభి ల భాష మర్చిపోయారా?, ఐటీడీపీ సంస్థ పేరిట టీడీపీ ఆఫీస్ నుంచే మహిళలను అసభ్యంగా తిడుతూ పోస్టులు పెడుతున్నారు. మీ అనుకూల మీడియా ప్రతినిధి టీవీ 5 సాంబశివరావు సినిమా పరిశ్రమ లోని మహిళలను ఉద్దేశించి మాట్లాడిన బూతు పురాణం పై ఎందుకు మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. రాష్టంలో శాంతి భద్రతలు అట్టర్ ఫ్లాప్.. గంజాయి నిందితుడి పై హోంమంత్రి తెల్లమొహం.

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన అట్టర్ ఫ్లాప్ అయింది. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే ఈ రాద్ధాంతం చేస్తున్నారు. హోంమంత్రి పక్క నియోజకవర్గంలో 4 ఏళ్ల చిన్నారి 'జ్ఞానేశ్వరి' తప్పిపోయి 11 రోజులు అవుతున్నా.. ఆ తల్లి దండ్రులకు భరోసా ఇచ్చే కనీస ఆలోచన ఎందుకు రాలేదు. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో 790 మంది హతమయ్యారు, 30 రాజకీయ హత్యలు జరిగాయి, వేలాది మంది మహిళల పై అఘాయిత్యాలు జరిగాయి. లాకప్ డెత్‌లు జరుగుతున్నాయి, డియస్సీలో ఉద్యోగాలు అమ్మేసుకుంటున్నారు, ఆక్వా రైతులు ఫీడ్ రేట్లు పెరిగి రోడ్డున పడ్డారు. వీటి పై ప్రశ్నిస్తే 'మహిళా సెంటిమెంట్' తెస్తారా?, గంజాయి స్మగ్లర్ 'సోహైల్' పోలీసుల నుంచి ఎలా తప్పించుకున్నాడని పాత్రికేయులు అడిగితే.. హోంమంత్రి సమాధానం చెప్పలేక తెల్లమొహం వేసి అధికారుల వైపు చూస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 30 వేల మంది మహిళలు అపహరణకు గురయ్యారని, వారిని వెనక్కి తెస్తామని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఈ రెండేళ్లలో ఎంత మందిని వెనక్కి తెచ్చారో హోంమంత్రే సమాధానం చెప్పాలి. నాపై కేసులు పెడుతున్నామని బెదిరిస్తున్నారు.. రాష్ట్రం లోనే కాదు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఫిర్యాదు చేసినా నేను భయపడనని గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు. దళితులు, మహిళల పై వైయస్సార్సీపీదే నిజమైన కమిట్ మెంట్ అన్నారు. మహిళలను హోంమంత్రిని చేయాలనే గొప్ప ఆలోచన మొదట చేసింది దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి ఐతే, ఒక దళిత మహిళను హోంమంత్రిగా కూర్చోబెట్టిన ఘనత వైయస్ జగన్ దే. దళితులుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని అవమానించిన చంద్రబాబుకు, ఆయన కూటమి నేతలకు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు

# అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్ ముఠా గుట్టురట్టు

**213.360 కేజీల గంజాయి స్వాధీనం ఐదుగురు నిందితుల అరెస్ట్.**

**పరవాడ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ.**









**అనకాపల్లి(పరవాడ), పెన్ సత్తా, జూన్ 17:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి.మోహనరావు ప్రత్యక్ష పర్యవేక్షణలో పరవాడ సీఐ ఆర్.మల్లికార్జున రావు, సిబ్బంది అంతరాష్ట్ర, అంతర్జాతీయ సంబంధాలు ఉన్న ఒక భారీ గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టు రట్టు చేశారు. లంకెలపాలెం జంక్షన్ వద్ద చాకచక్యంగా దాడి చేసి రూ.1,06,68,000/- (ఒక కోటి ఆరు లక్షల అరవై ఎనిమిది వేల రూపాయలు) విలువైన 213.360 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని పై బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా కేసు పూర్వాపరాలను వెల్లడించారు. ?16-06-2026 న మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో పరవాడ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ జి.ఎస్.వి.మహాలక్ష్మి నేతృత్వం లోని ప్రత్యేక బృందం లంకెలపాలెం జంక్షన్ (ఎన్హెచ్-16) వద్ద నిఘా పెట్టి, వాహన తనిఖీలు చేపట్టింది. నిందితులు పరస్పరం ఫోన్లలో సమాచారం ఇచ్చుకుంటూ పైలట్ బైక్ తో వస్తుండగా, పోలీసులు అత్యంత చాకచక్యంగా కారును, బైక్ ను చుట్టు ముట్టి అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా కారులో భారీగా తరలిస్తున్న గంజాయి పట్టుబడింది. పట్టుబడిన వారిలో ?అంతర్జాతీయ నేర చరిత్ర (ఏ1) మోడస్ అపరాండి. ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ1) షేక్ అజ్మల్ ఖాన్ స్వస్థలం తమిళనాడు లోని రామనాథపురం జిల్లా (ప్రస్తుతం ఇతని కుటుంబం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో నివసిస్తోంది). అంతర్జాతీయ నేర చరిత్ర ఇతనికి అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాతో సంబంధాలు ఉన్నాయి. గతంలో శ్రీలంక పోలీస్ నార్కోటిక్స్ బ్యూరో (కొలంబో) అధికారులకు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టు బడ్డాడు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ పరిమాణం శ్రీలంకలో ఇతను అరెస్ట్ అయిన సమయంలో ఇతని వద్ద నుండి 495 గ్రాముల మెథాంపెటమైన్, 8.583 కిలో గ్రాముల హాషిష్ లభించాయి. ఈ భారీ అంతర్జాతీయ డ్రగ్స్ కేసులో ఇతను 2022 నుండి 2025 వరకు శ్రీలంక లోని అత్యంత కట్టుదిట్ట మైన భద్రత గల 'బూస్సా హై సెక్యూరిటీ జైలు లో రిమాండ్ లో ఉన్నాడు, ప్రస్తుతం కేసు విచారణలో ఉంది. పాస్‌పోర్ట్ లేకుండా అక్రమ చొరబాటు: శ్రీలంక కోర్టులో బెయిల్ వచ్చినప్పటికీ, పాస్‌పోర్ట్ అక్కడి అధికారుల వద్దే ఉంది. అయినప్పటికీ ఇతను సముద్ర మార్గం (బోటు) ద్వారా అక్రమంగా భారతదేశం లోకి చొరబడ్డాడు. మధ్యలో మళ్లీ ఒకసారి శ్రీలంక కోర్టు విచారణకు వెళ్లి, తిరిగి భారత్ కు దొంగ చాటుగా వచ్చాడని దర్యాప్తులో తేలింది. అంతరాష్ట్ర నెట్‌వర్క్ సంప్రదింపులు: భారతదేశానికి వచ్చిన తర్వాత ఇతనికి తమిళనాడుకు చెందిన రాజా (ఏ6) అనే డ్రగ్స్ వ్యాపారితో సంబంధాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతాల నుండి గంజాయిని విజయవాడ, చెన్నై తదితర ప్రాంతాలకు తరలించేలా స్కెచ్ వేశారు. సరుకు సేకరణ: మొదట పెదబయలు మండలం, గోమంగి గ్రామానికి చెందిన శెట్టి రవికుమార్ ఏ నాని (ఏ5) బృందానికి రూ.6 లక్షలు ఇచ్చి గంజాయి కోసం ప్రయత్నించారు. అక్కడ సరుకు రావడం ఆలస్యం కావడంతో, ప్రత్యామ్నాయంగా ఒడిశా (జనబ ప్రాంతం)కు చెందిన శ్యామ్ (ఏ7) ద్వారా గంజాయిని సేకరించారు. ఇందుకు ఏ1 తమ్ముడు షేక్ అబ్దుల్ రెహమాన్ (ఏ2), తోలం దుర్గాప్రసాద్ (ఏ3)లు రవాణా ఏర్పాట్లు చూశారు. రవాణాకు కారు ఏర్పాటు: నిందితుడు కొల్లేజి లోవప్రసాద్ (ఏ4) గంజాయి రవాణా అని తెలిసి కూడా లాభాల కోసం తన స్విఫ్ట్ డిజైర్ కారును ఇచ్చి, స్వయంగా డ్రైవ్ చేస్తూ రవాణాలో పాల్గొన్నాడు.

మీడియా సమావేశం సాక్షిగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కేసును విజయవంతంగా ఛేదించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఘనంగా అభినందించారు. ?ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అంతర్జాతీయ ముఠాను పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి.మోహన రావు, సీఐ ఆర్.మల్లికార్జున రావు, మహిళా ఎస్ఐ జి.ఎస్.వి.మహాలక్ష్మి, సిబ్బందికి, ఈగల్ టీంకు ఎస్పీ స్వయంగా ప్రశంసా పత్రాలను, నగదు పురస్కారాలను అందజేసి సత్కరించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా పనిచేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా కొనియాడారు.

?అరెస్ట్ చేసిన ఐదుగురు నిందితులను (ఏ1 నుండి ఏ5) వైద్య పరీక్షల అనంతరం అనకాపల్లి గౌరవ 11వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరుస్తున్నారన్నారు. ?పరారీలో ఉన్న మిగిలిన నిందితులు (ఏ6 రాజా - చెన్నై, ఏ7 శ్యామ్ - ఒడిశా పెదబయలుకు చెందిన ఇతరుల) కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

?ఈ ముఠా వెనుక ఉన్న హవాలా డబ్బు లావాదేవీలు, అంతరాష్ట్ర డ్రగ్ నెట్‌వర్క్ పై లోతైన దర్యాప్తు సాగుతోందని ఎస్పీ తెలిపారు.

## కనకదుర్గ ఆలయంలో నవమి వర్సికోత్సవం సందరభంగా పెళ్లిరాట



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 17:** గవరపాలెం శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయములో నవమి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కె హరి నారాయణ, కే శివకేశవ, ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ నవమి వార్షికోత్సవ వేడుకలు భాగంగా ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో ఆలయం వద్ద పెండ్లి రాట మహోత్సవం ఘనంగా జరిగింది. పెండ్లిరాట పూజలో పాల్గొన్న పొలమర శెట్టి వెంకట అప్పారావు వాణి, కాండ్రేగులు నీలకంటేశ్వర పవన్ నిఖిత, పొలమర శెట్టి యుగంధర్ జ్యోతి దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, మరిడిమాంబ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత చిన్నారులకు సహాయ ఉపకరణాల కిట్లు పంపిణీ





**నక్కపల్లి, పెన్ సత్తా,జూన్17:** భవిత చిన్నారులకు సహాయ ఉపకరణాల కిట్లు ను బుధవారం పంపిణీ చేశారు.స్థానిక కో ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో ఆలిమ్ కో సంస్థవారు అందించిన సహాయ ఉపకరణాలను అందజేశారు.వీటిలో వీల్ చైర్, ఎమ్.ఆర్.కిట్లను స్థానిక మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్ నాగన్నదొర ల చేతులమీదుగా అందజేసినట్లు హెచ్.ఎమ్.పతివాడ విజయ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయిన మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఈ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవడంవలన పిల్లలలో మానసిక అభివృద్ధి,ఏకాగ్రత, త్వరితగతిన అభ్యాస నైపుణ్యాలు అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలుంటాయన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాలను,అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం అయ్యేటట్లు చూడాలన్నారు.భవిత కేంద్రంలో చదువుతున్న పిల్లలకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు,రాయితీలు కల్పిస్తుందని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరి, డి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువులకు ఘన సన్మానం



**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 17:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయుష్ విభాగంలో పనిచేస్తున్న యోగ గురువులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ ఘనంగా సన్మానించారు. బుధవారం ఉదయం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రోటోకాల్ యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో యోగా శిక్షణ ఇస్తున్న యోగా గురువుల సేవలు వెలకట్టలేనివని హోం మంత్రి అనిత అన్నారు. ఈ మేరకు ప్రోటోకాల్ యోగా ఇన్స్ట్రక్టర్ రాయవరపు శ్రీను, యోగా గురువులు దవరసింగి రాంబాబు, సత్తిబాబు, సన్యాసినాయుడు, అప్పారావు, డీ ఎన్ వీ సాయో, చంద్రిక,సరోజినీ, సుధా తదితరులను మంత్రి అనిత, ఎంపీ రమేష్ లు సత్కరించి అభినందనలు తెలియజేసారు.

## రెండో వన్డేలో అఫ్ఘాన్ చిత్తు..

# సిరీస్ భారత్ సొంతం

లక్నో వేదికగా అఫ్ఘానిస్తాన్‌తో జరిగిన రెండో వన్డేలో 170 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో మరో మ్యాచ్ మిగిలుండగానే మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో టీమిండియా సొంతం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 403 పరుగుల టార్గెట్‌ను చేధించలేక అఫ్ఘాన్ చతికల పడింది. పర్యాటక జట్టు లక్ష్య చేధనలో భారత బౌలర్ల ధాటికి 44.3 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌటైంది. అఫ్ఘానిస్తాన్ బ్యాటర్లలో రెహమత్ షా(79) టాప్ స్కోరర్‌గా నిలవగా.. గుర్బాజ్(41), అటల్(42) పర్వాలేదన్పించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్ తలా మూడు వికెట్లు సాధించారు. వీరిద్దరితో పాటు అరంగేట్ర ప్రిన్స్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోరు సాధించి టీమిండియా ఆలౌట్ అయింది. శుబ్‌మన్ గిల్ (154), ఇషాన్ కిషన్ (125) సెంచరీలతో కదం తొక్కారు. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడో వన్డే జూన్ 20న చెన్నై వేదికగా జరగనుంది.



## శుబ్‌మన్ సరికొత్త చరిత్ర.. తొలి భారత క్రికెటర్‌గా

టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్-2026లో దుమ్ములేపిన గిల్.. ఇప్పుడు అదే జోరును అఫ్ఘానిస్తాన్ సిరీస్‌లో కనబరుస్తున్నాడు. లక్నో వేదికగా అఫ్ఘాన్‌తో రెండో వన్డేలో గిల్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. కేవలం 77 బంతుల్లోనే తన 9వ వన్డే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 110 బంతులు ఎదుర్కొన్న గిల్.. 22 ఫోర్లు, 2 సిక్స్‌లతో 154 పరుగులు చేశాడు. ఈ అద్భుత శతకంతో వన్డే క్రికెట్‌లో 3000 పరుగుల మైలురాయిని దాటాడు. తద్వారా వన్డేల్లో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన భారత ఆటగాడిగా గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ ఫీట్‌ను గిల్ కేవలం 62 ఇన్నింగ్స్‌లలో అందుకున్నాడు. గతంలో ఈ రికార్డు శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్(72 ఇన్నింగ్స్‌లు) పేరిట సంయుక్తంగా ఉండేది. తాజా నాక్‌తో వారిద్దరిని శుబ్‌మన్ అధిగమించాడు. బంతులు పరంగా ఈ ఫీట్ సాధించిన జాబితాలో మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్(2995) అగ్రస్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో గిల్(3016) ఉన్నాడు. అదేవిధంగా వన్డేల్లో ఫాస్టెస్ట్ 150 చేసిన మూడో



ప్లేయర్‌గా వీరేంద్ర సెహ్వాగ్‌ను గిల్ అధిగమించాడు. సెహ్వాగ్ 2011లో వెస్టిండీస్‌పై 112 బంతుల్లో ఈ ఫీట్ సాధించగా.. అఫ్ఘాన్‌తో మ్యాచ్‌లో గిల్ కేవలం 108 బంతుల్లో ఈ ఘనతను అందుకున్నాడు. ఈ జాబితాలో ఇషాన్ కిషన్(103) అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోర్ చేసి ఆలౌటైంది.

## స్పోర్ట్స్

## భారత్ అదుర్స్.. నెదర్లాండ్స్‌పై భారీ విజయం




**లీడ్స్ :** మహిళల టీ20 ప్రపంచకప్ తొలి పోరులో దాయాది పాకిస్థాన్ భరతం పట్టిన భారత్ మలి మ్యాచ్‌లో చిన్న జట్టు నెదర్లాండ్స్‌ను ?తచిత్తుగా ఓడించింది. బుధవారం ఏకపక్షంగా సాగిన లీగ్ పోరులో95 పరుగుల తేడాతో డచ్‌పై భారీ విజయం సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన(47 బంతుల్లో 74), షెఫాలీ వర్మ (55) అర్ధసెంచరీలతో తొలుత భారత్ 20 ఓవర్లలో 209/5 స్కోరు చేసింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. మంధాన, షెఫాలీ తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించగా, రీచాఘోష్(8 బంతుల్లో 20 నాటౌట్) ధనాధన్ ఆటతీరుతో భారత్ 200 మార్క్ అందుకుంది. లక్ష్యఛేదనలో తెలుగు స్పిన్నర్ శ్రీచరణి(4/19) ధాటికి డచ్ టీమ్ 17.3 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. చరణికి తోడు షెఫాలీ(3/20), నందినిశర్మ(2/22) దెబ్బకు నెదర్లాండ్స్ కెప్టెన్ డీ లీడె(28), హీథర్ సీజర్స్(21) మినహా అందరూ స్వల్ప స్కోర్లకు పెవిలియన్ చేరారు. మంధానకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

మానస చౌదరి సంప్రదాయ శోభ: అరంగేట్రం నుండి వర్ధమాన తారగా...



## రష్మిక మందన్న మొదటి A-రేటెడ్ ఫిలిమ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో మొదటిసారి ఒక ఘాటైన రొమాంటిక్ -ఏ- రేటెడ్ సినిమాలో నటించారు. బాలీవుడ్ నటులు షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన -కాక్‌టెయిల్ 2- చిత్రానికి సెన్సార్ బోర్డ్ (జదీఖీజ) తాజాగా ూ సర్టిఫికేట్ జారీ చేసింది. సాధారణంగా రష్మిక ఇప్పటివరకు నటించిన సినిమాలన్నీ ఖ లేదా యుఏ సర్టిఫికేట్‌లతోనే వచ్చాయి. గతంలో -యానిమల్- చిత్రానికి -ఏ- సర్టిఫికేట్ వచ్చినా.. అది భారీ రక్తపాతం, వయలెంట్ యాక్షన్ వల్ల వచ్చింది. కానీ ఇప్పుడు రానున్న -కాక్‌టెయిల్ 2- మాత్రం పూర్తిగా ఘాటైన శృంగార సన్నివేశాలు, రొమాంటిక్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నిండి ఉండటం వల్లే వయోజనులకు మాత్రమే (అడల్ట్స్ ఓన్లీ) అని సెన్సార్ బోర్డు తేల్చేసింది. ఈ శుక్రవారం -జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతున్న ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే కొన్ని పరిమిత స్క్రీన్లలో ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే ఈ చిత్రానికి -ఏ- సర్టిఫికేట్ లభించిన విషయం వెలుగులోకి వచ్చింది. రష్మికతో పాటు గ్లామరస్ బ్యూటీ కృతి సనన్‌కు కూడా ఇది కెరీర్‌లో మొదటి అడల్ట్ ఫిల్మ్ కావడం గమనార్హం. ఈ చిత్రంలో కృతి సనన్ మునుపెన్నడూ చూడని బోల్డ్ - గ్లామ్ లుక్‌లో కనిపించనున్నారు. -తేరే ఇష్క్ మే- చిత్రంలో ఎంతో ఇంటెన్స్ రోల్ పోషించిన కృతి.. ఇందులో ఇలాంటి పూర్తి బోల్డ్ అవతారంలోకి మారడం చూసి అభిమానులు సైతం షాక్‌కు గురవుతున్నారు. గతంలో 2012లో వచ్చిన -కాక్‌టెయిల్- చిత్రం సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకోన్, దయానా పెంటిల మధ్య నడిచే ముక్కోణపు ప్రేమకథగా వచ్చి బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయం సాధించింది. ముఖ్యంగా ఆ సినిమా దీపికా పదుకోన్ కెరీర్‌ను మలుపు తిప్పింది. అయితే ఆ మొదటి భాగం సెకండ్ హాఫ్‌లో కాస్త మెలోడ్రామాగా మారినా... ఈ సరికొత్త సీక్వెల్ మాత్రం మొదటి నుండి చివరి వరకు చాలా కూల్‌గా, హాయిగా సాగిపోతుందని నిర్మాత దినేష్ విజన్ ట్రైలర్ లాంచ్‌లో వెల్లడించారు. అయినా థియేటర్లలో యూత్‌ను ఆకట్టుకునేలా ఇందులో బోల్డ్ సీన్స్ మోతాదు కాస్త గట్టిగానే ఉన్నట్లు తెలుస్తోంది. సినిమా ట్రైలర్ - కథనం చూస్తే.. 2012 నాటి మొదటి భాగం టెంప్లేట్‌నే మేకర్స్ ఫాలో అయినట్లు స్పష్టమవుతోంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ విపరీతమైన స్టైల్, అందమైన సముద్ర తీరాలు, హాట్‌నెస్ - సెక్సీనెస్ కవ్విస్తూనే ఉన్నాయి. అయితే ఈ ప్రోమో కేవలం గ్లామర్‌ను నమ్ముకుని కాస్త డొల్లగా ఉందనే విమర్శలు కూడా వస్తున్నాయి. సినిమాలో ఏదైనా బలమైన కంటెంట్ ఉందా లేదా అనేది కేవలం ట్రైలర్ చూసి ఇప్పుడే అంచనా వేయలేం. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఉందని... ఇది ఒక క్వీర్ -స్వలింగ ప్రేమకథ అనే పుకార్లు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. దీనిపై క్లారిటీ రావాలంటే జూన్ 19 వరకు ఆగాల్సిందే. మొదటి భాగం -కాక్‌టెయిల్- అంతటి భారీ బ్లాక్‌బస్టర్ కావడానికి సంగీత దర్శకుడు ప్రీతమ్ అందించిన అద్భుతమైన పాటలు ఒక ముఖ్య కారణం. కానీ ఈ సీక్వెల్ చిత్రానికి సంబంధించిన ప్రోమో - సౌండ్‌ట్రాక్ మొదటి భాగం అంత ఆకట్టుకునేలా లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా.. షాహిద్ కపూర్‌తో పాటు కృతి సనన్, రష్మిక మందన్నల బోల్డ్ అండ్ రొమాంటిక్ కెమిస్ట్రీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. మరి ఈ ఘాటైన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో వేచి చూడాలి.

శ్రేయా ధన్వంతరి యొక్క బోల్డ్ గ్లో: తెలుగు అరంగేట్రం నుండి ఝు స్టార్ వరకు



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com